ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి




# 9 నెలల గర్భిణిని హతమార్చిన భర్త



ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 25

ఇందల్వాయిమండలంలోని గన్నారం గ్రామానికి చెందినఎర్గు సుమలత, భర్త పేరు: నాగేష్ వయస్సు: 35 సంవత్సరాలు, కులం: ఎస్సీ మాల, వృత్తి: వ్యవసాయం,

నిందితుని వివరాలు :

ఎర్గు నాగేష్ ఏ నయేష్, తండ్రి పేరు: మహేందర్, వయస్సు: 31 సంవత్సరాలు, కులం: ఎస్సీ మాల, వృత్తి: డ్రైవర్, నివాసం: ఇంటి నెం. 7-23, గన్నారం

నేరస్థుడు మృతురాలు భార్యాభర్తలు, సుమారు 10 సంవత్సరాల క్రితం మృతురాలు ఎరుగూ సుమలతను నిందితుడు ఎరుగూ నాగేష్ ఏ నయేష్ వివాహం చేసుకున్నారు. వారికి ముగ్గురు మగ పిల్లలు ఉన్నారు. మృతురాలు 9వ నెల గర్భవతి.

-మిగతా 2లో..

# కొండాపూర్‌లో కలెక్టర్ విస్తృత పర్యటన

**-ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, పాఠశాల, ఆరోగ్య కేంద్రం తనిఖీ**

**-నాణ్యత, పారదర్శకత, సేవల మెరుగుదలకు ఆదేశాలు**

**రాజంపేట ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**

జిల్లాలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం రాజంపేట మండలం కొండాపూర్ గ్రామంలో విస్తృత పర్యటన నిర్వహించారు. ముందుగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించి పురోగతిని సమీక్షించారు. ఇంటి నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులతో ప్రత్యక్షంగా

-మిగతా 2లో..



# బీరులో చెత్త

**- కంగు తిన్న బీరు ప్రియులు**

**- దానికి నాకు సంబంధం లేదు అని చేతులెత్తేసిన యాజమాన్యం**

**- ఎక్సైజ్ శాఖ తక్షణ చర్యలు చేపట్టాలి**

2 లో





## మా గ్రామాలకు బస్సు పంపండి

# మహాప్రభో..!

## ఆర్టీసీ లేక మారుమూల గ్రామాల ఆవేదన

**రాజంపేట ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల పరిధిలోని శివాయిపల్లి, తలమడ్ల, ఆరేపల్లి, ఆరేపల్లి తాండా, తిప్పాపూర్, రామేశంపల్లి, బిక్కనూర్ తదితర మారుమూల గ్రామాలకు నేటికీ ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో కామారెడ్డి డిపో నుంచి రాజంపేట మీదుగా బిక్కనూర్ వరకు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం రెండు సార్లు బస్సులు నడిచేవి. ప్రతి సోమవారం శ్రీ సిద్ధ రామేశ్వర దేవస్థానం వరకు ప్రత్యేక సౌకర్యం ఉండేది. మహాశివరాత్రి సందర్భంగా అదనపు బస్సులు కూడా నడిపేవారు. ప్రస్తుతం ఆ సౌకర్యం పూర్తిగా నిలిచిపోయింది. నూతనంగా ఏర్పడిన రాజంపేట మండల కేంద్రానికి వెళ్లేందుకు కూడా సరైన రవాణా లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు పై చదువుల కోసం కామారెడ్డికి వెళ్లాల్సి ఉన్నా బస్సు లేక చదువులు మధ్యలోనే ఆగిపోతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురు యువత ఉన్నత విద్యకు దూరమై గ్రామాల్లోనే కూలి పనులు

-మిగతా 2లో..

# మా గ్రామాలకు బస్సు పంపండి మహాప్రభో..!




చేసుకుంటూ మిగిలిపోతున్నారు. రైతులు తహసీల్దార్ కార్యాలయం, మండల అభివృద్ధి కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంటి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేందుకు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గర్భిణీలు నెలవారీ వైద్య పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుండగా రవాణా లేక ప్రమాదకర పరిస్థితులు నెలకొంటున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో కూడా వాహనం దొరకక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యపై నూతనంగా ఎన్నికైన సర్పంచులకు, సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేకపోయిందని గ్రామస్తులు వాపోతున్నారు. "మాకు ఒక్క బస్సు సౌకర్యం కల్పించండి సారు... మా పిల్లల చదువులు, మా ఆరోగ్యం, మా ఉపాధి కోసం మీ దయ కావాలి" అంటూ విద్యార్థులు, మహిళలు, గర్భిణీలు, రైతులు వేడుకుంటున్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందాలంటే ముందుగా రవాణా సౌకర్యం ఉండాలని ప్రజలు పేర్కొంటున్నారు. మారుమూల గ్రామాల పరిస్థితిని గుర్తించి రోజుకు కనీసం రెండు సార్లు రాజంపేట మండల కేంద్రం నుంచి బస్సులు నడపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమాన హక్కులతో అందరికీ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కొండాపూర్‌లో కలెక్టర్ విస్తృత పర్యటన





మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన నిర్మాణం చేపట్టాలని సూచించారు. పనులు వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులోగా గృహప్రవేశం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా పనులు నిర్వహించాలని స్పష్టం చేశారు. అవసరమైన నిర్మాణ సామగ్రి, సాంకేతిక సహాయం సమయానికి అందేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తనిఖీ తదుపరి కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్, అక్కడ అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. భోజన నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేసి, పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులతో తరగతి గదిలో కలిసి గణిత సమస్యలు పరిష్కరింపజేసి వారి అవగాహన స్థాయిని అంచనా వేశారు. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ గణితం పై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. నిరంతర అభ్యాసంతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు బోధనలో నూతన పద్ధతులు అవలంబించాలని సూచించారు. సంస్థల సామాజిక బాధ్యత నిధుల సహకారంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని కలెక్టర్ ప్రారంభించారు. విద్యార్థులు పఠనం పై ఆసక్తి పెంపొందించుకుని గ్రంథాలయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంకేతిక ప్రయోగశాలలో విద్యార్థులు రూపొందించిన కోడింగ్, రోబోటిక్స్ ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు. విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఆరోగ్య మందిరంలో ఆకస్మిక తనిఖీ కొండాపూర్ గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని కూడా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో అందుతున్న వైద్య సేవల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న సేవలు, చిన్నారుల టీకాలు, ఇతర వైద్య సేవల వివరాలు తెలుసుకున్నారు. హాజరు పట్టిక, బయటి రోగుల నమోదుపత్రాలు, మందుల నిల్వలు, పంపిణీ వివరాలను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బందికి అవసరమైన సదుపాయాల గురించి ఆరా తీసి, మరుగుదొడ్ల కొరత ఉన్నట్టు తెలిసిన వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు వివిధ వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని విజ్ఞప్తి చేయగా, రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే అన్ని రకాల వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కొండాపూర్ గ్రామ సర్పంచ్ కీసర కృష్ణ, ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బీరులో చెత్త






కామారెడ్డి (ఆర్ సి)ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)

కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేటు వైన్ షాపులో ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేసే నిర్లక్ష్యం చోటుచేసుకుంది. మద్యం ప్రియులు ఎంతో ఇష్టంగా తాగి బీరులో చెత్త చెదారం కనిపించడంతో వినియోగదారులు ఖంగుతిన్నారు. స్థానికంగా ఉన్న ఒక వ్యక్తి సాయంత్రం వైన్ షాప్ లో బీరు కొనుగోలు చేసి అక్కడే తాగుతుండగా బాటిల్లో చెత్త కనిపించిందని ఆరోపించాడు. వెంటనే ఈ విషయమై షాపు యజమానిని ప్రశ్నించగా నేను తయారు చేయలేదు. అది నా బాధ్యత కాదు, దాని పూర్తి బాధ్యత కంపెనీదే అని తప్పించుకున్నాడు. చెత్త ఉన్న బీరు నువ్వు గ్లాసులో పోసి అక్కడ ఉన్న సిబ్బందికి చూపించినప్పటికీ ఎవరు స్పందించక పోవడం తో వినియోగదారులు తీవ్ర అసంతృప్తి గురయ్యారు. ఇలాంటి కల్పితం కళ్ళ ముందు కనిపిస్తున్న దానికి బదులుగా వేరే బాటిల్ ఇవ్వలేదు అని వినియోగదారుడు అసహనం వ్యక్తం చేశాడు. ఈ విషయమై తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ వారు వెంటనే స్పందించి విచారణ చేసి బాధ్యుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు, స్థానికులు డిమాండ్ చేశారు. వాటిల్లో లోపం ఉంటే వెంటనే మార్పిడి చేసి కస్టమర్కు సంతృప్తికరమైన సమాధానం ఇవ్వడం ప్రాథమిక విధి అని ప్రజలు మండిపడ్డారు.

# 9 నెలల గర్భిణిని హతమార్చిన భర్త

దంపతుల మధ్య అనుమానాల కారణంగా తరచూ గొడవలు జరిగేవి. నిందితుడు మద్యం సేవించడానికి అలవాటుపడి, మృతురాలిపై శారీరకంగా మానసికంగా వేదించేవాడు. రెండో వివాహం చేసుకోవాలనే ఉద్దేశంతో మృతురాలిని హతమార్చాలని నిర్ణయించుకొని, తేదీ 22/23-02-2026 మధ్య రాత్రి సుమారు అర్ధరాత్రి సమయంలో, నిందితుడు నిద్రిస్తున్న మృతురాలిని మెడను నులిమి హత్య చేసి, సహజ మరణంగా చూపించేందుకు ప్రయత్నించినాడు.

ఇట్టి విషయం మృతురాలి తల్లి జగ్గ బాలరాజవ్వ, భర్త పేరు: లేట్ బాలరాజు, వయస్సు: 67 సంవత్సరాలు, కులం: ఎస్సీ--మాల, వృత్తి: గృహిణి, నివాసం: తిమ్మకపల్లి గ్రామం, కామారెడ్డి పట్టణం పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు లో బాగంగా నిందితుడిని ఈ రోజు అరెస్ట్ చేసి రేమండ్ కు తరలించననైనది. ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి సీఐ వినోద్ ఎస్ఐ సందీప్ రిమాండ్కుతరలిస్తున్నట్లు తెలిపారు

# శాబ్దిపూర్ గ్రామం - తండాలో ఉపాధి హామీ పనులు

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం శాబ్దిపూర్ మరియు శాబ్దిపూర్ తండాలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు, గ్రామ మౌలిక వసతుల అభివృద్ధికి ఈ పనులు బాటలు వేస్తున్నాయి. ఆరు వారాలుగా నిరంతర పనులుశాబ్దిపూర్ గ్రామంలో గత ఆరు వారాలుగా ఉపాధి హామీ పనులు నిరంతరంగా కొనసాగుతున్నాయి. చెరువుల పునరుద్ధరణ, మట్టి తవ్వకాలు, నీటి నిల్వ గుంటల నిర్మాణం, కాల్వల శుభ్రపరిచే పనులు, గ్రామ రహదారుల మరమ్మతులు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. గ్రామ సర్పంచ్ రేకుల పద్మ పనులను స్వయంగా పరిశీలించి, పనుల నాణ్యత, కూలీల హాజరు, వేతనాల చెల్లింపులపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ సీతారాం నాయక్ ఫీల్డ్ అసిస్టెంట్ రవి గ్రామపంచాయతీ సెక్రటరీలుగ్రామ పెద్దలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు. కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పని వాతావరణం కల్పించాలని, వేతనాలు సమయానికి జమ కావాలని సర్పంచ్ సూచించారు.

**తండాలో 60--70 మంది కూలీలతో జోరు**

శాబ్దిపూర్ తండాలో కూడా గత మూడు నుంచి నాలుగు వారాలుగా ఉపాధి పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. రోజుకు సుమారు 60 నుండి 70 మంది వరకు కూలీలు పాల్గొంటూ తండా అభివృద్ధికి తోడ్పడుతున్నారు. తండాలో చెరువు పునరుద్ధరణ, రోడ్ల సవరింపు, మట్టి పనులు చేపడుతున్నారు.



తండా సర్పంచ్ సీతారాం నాయక్ పనులను తనిఖీ చేసి, నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కూలీలకు తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**గ్రామ ప్రజల హర్షం**

ఉపాధి హామీ పనుల వల్ల గ్రామాల్లో నిరుద్యోగ సమస్య కొంతవరకు తగ్గిందని, కుటుంబాలకు ఆర్థిక బలం చేకూరుతోందని స్థానికులు పేర్కొన్నారు. అలాగే చేపడుతున్న పనులు పూర్తయ్యాక గ్రామ మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

శాబ్దిపూర్ గ్రామం -- తండా కలిసి అభివృద్ధి పథంలో దూసుకెళ్తూ, ఉపాధి హామీ పథకం విజయవంతంగా అమలు అవుతోంది.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 25. (ప్రజాజ్యోతి)**

జిల్లాలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. బుధవారం రాజం పేట మండలం కొండాపూర్ లో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న సంబంధిత గ్రామాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న ఇళ్ల పనుల తీరును సమీక్షించారు.

ఈ సందర్భంగా ఇంటిని నిర్మించుకుంటున్న లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఇళ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసి, నిర్ణీత గడువులోగా లబ్ధిదారులకు గృహప్రవేశం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా పనులు నిర్వహించాలని స్పష్టం చేశారు. అవసరమైన నిర్మాణ సామగ్రి, సాంకేతిక సహాయం లభ్యమయ్యేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.

కలెక్టర్ వెంట పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



# ప్రజల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు

## - ఫరీద్‌పేట్ గ్రామంలో 24 సీసీ కెమెరాలను ప్రారంభించిన ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 25. (ప్రజాజ్యోతి)**

మాచారెడ్డి మండలంలోని ఫరీద్‌పేట్ గ్రామంలో గ్రామస్తులు మరియు గ్రామ పాలకవర్గం సంయుక్తంగా సామాజిక బాధ్యతతో ఏర్పాటు చేసిన 24 సీసీ కెమెరాలను కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి బుధవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న ఏఎస్పీ, గ్రామ భద్రత కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసుల పనితీరుతో సమానమని, ఇది గ్రామ భద్రతకు నిరంతరం నిఘా ఉంచే 'మూడో కన్ను' లాంటిదని పేర్కొన్నారు. గ్రామంలోకి వచ్చే కొత్త వ్యక్తుల కదలికలు, అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఏదైనా నేర సంఘటన జరిగినప్పుడు నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్ట్ చేయడంలో ఈ కెమెరాల దృశ్యాలు పోలీసులకు బలమైన సాక్ష్యాలుగా ఉపయోగపడతాయని, తద్వారా నేరస్థుల్లో భయం పెరిగి నేరాలు తగ్గుముఖం పడతాయని వివరించారు.

అనంతరం అర్రీవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కల్పించిన ఏఎస్పీ, వాహనదారులు ముఖ్యంగా యువత తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అతివేగం, అజాగ్రత్త కారణంగా అమూల్యమైన ప్రాణాలు కోల్పోవద్దని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం జరిమానాల నుంచి తప్పించుకోవడానికి మాత్రమే కాకుండా, మన ప్రాణ రక్షణ కోసం కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించి, తమ గ్రామ భద్రతలో భాగస్వాములుగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాచారెడ్డి ఎస్ఐ అనిల్, పోలీస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామ భద్రత కోసం స్వచ్ఛందంగా నిధులు సమకూర్చి సీసీ కెమెరాల ఏర్పాటు చేసిన గ్రామస్తుల చొరవను ఏఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

చివరగా, ఫరీద్‌పేట్ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన గ్రామస్తుల సామాజిక బాధ్యతను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు మరియు పోలీస్ శాఖ పరస్పర సహకారంతోనే నేరరహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, ఇతర గ్రామాలు కూడా ఫరీద్‌పేట్‌ను ఆదర్శంగా తీసుకొని తమ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోవాలని ఆయన సూచించారు.



## ఆరేపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన



**రాజంపేట ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను గ్రామ సర్పంచ్ రోజా కృష్ణారావు పరిశీలించారు. హౌసింగ్ సహాయ ఇంజనీరు, పంచాయతీ కార్యదర్శి తదితరులతో కలిసి ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడిన సర్పంచ్, ఇంటి నిర్మాణ పనుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని నాణ్యమైన నిర్మాణం చేపట్టాలని సూచించారు. పనులు వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులు త్వరలోనే తమ సొంతింటిలో గృహప్రవేశం చేయాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతోందని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో ప్రతి అర్హుడికి పథకం ప్రయోజనం అందేలా పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా పనులు కొనసాగాలని అధికారులను ఆదేశించారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని సర్పంచ్ స్పష్టం చేశారు.

## నూతన బోర్ మోటర్ ప్రారంభం



**రామారెడ్డి ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండలంజగదాంబ తండా గ్రామా పంచాయతీలో సర్పంచ్ లతాబాయ్ నంద, 4వ వార్డు, 5వ వార్డు, 6వ వార్డులో బోరు మోటార్ బిగించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ గంగావత్ పూర్ణరాజు, వార్డు మెబార్లు గంగావత్ రవీందర్, గంగావత్ నీలాచందర్, సలవత్ బుజ్జి రమేష్, పెద్ద మనుషులు చంద్రునాయక్, మోహన్ రాజు నారాయణ, రెడ్డి, గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

## పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం

**రామారెడ్డి ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండలంలోని పోసానిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పోలీసులు పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర ఆదేశానుసారం సబ్-ఇన్స్పెక్టర్ పి.రాజశేఖర్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు, మైనర్ డ్రైవింగ్, సైబర్ నేరాలు, టోల్ ఫ్రీ నంబర్ 1930, షిటీమ్స్, వివిధ సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. షి టీమ్ నం 8712686094, అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని, ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్, సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని, మంచి లక్ష్యంతో చదువు కోవాలని, ఏ చిన్న కేసు అయినా జీవితాలు నాశనం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, శేషరావు, సాయిలు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గందె ప్రశాంత్ కుమార్, జ్యోత్స్న, శివకృష్ణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కామారెడ్డి మండల సమైక్య ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ఎంటర్ప్రైజెస్ కార్యక్రమం

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి**

11 మండలాల నుండి 73 మంది లబ్ధిదారుల ఎంపిక -- సబ్సిడీతో ఆదాయాభివృద్ధికి కొత్త దిశగ్రామీణ యువత, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు -- అధికారుల సూచనలు

కామారెడ్డి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి ప్రతినిధి):

కామారెడ్డి మండల సమైక్య ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న () పథకం కింద లబ్ధిదారుల ఎంపిక మరియు రిజిస్ట్రేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించి, స్థానిక ఉత్పత్తులకు విలువ ఆధారిత ప్రాసెసింగ్ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం.

కామారెడ్డి మండలంతో పాటు రాజంపేట, మాచారెడ్డి, రామారెడ్డి, తాడ్వాయి, బీబీపేట్, దోమకొండ, ఎల్లారెడ్డి, గాంధారి, సదాశివనగర్, బిక్నూర్ మండలాల నుండి మొత్తం 73 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. ఎంపికైన లబ్ధిదారులు తమ స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన కోసం ప్రభుత్వ సబ్సిడీ, బ్యాంకు రుణ సదుపాయాలు, శిక్షణ మరియు మార్కెటింగ్ మద్దతు పొందనున్నారు.

ఈ కార్యక్రమానికి అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (అడిషనల్ డిఆర్డిఒ) శ్రీమతి విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పథకం అమలు విధానం, సబ్సిడీ శాతం, బ్యాంకు రుణాల ప్రక్రియ, యూనిట్ స్థాపనలో పాటించాల్సిన నిబంధనలు మరియు మార్కెటింగ్ అవకాశాలపై సమగ్రంగా వివరించారు. జిల్లా డిఆర్పీలు, సీసీలు, మండల సమైక్య ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

అధికారులు మాట్లాడుతూ, గ్రామీణ మహిళలు, యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ మరియు శిక్షణలను



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానికంగా లభించే వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి మార్కెట్లోకి తీసుకువెళితే అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు.

గ్రామీణ ఆర్థికాభివృద్ధికి బలమైన అడుగు

పథకం ద్వారా చిన్నతరహా ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ పథకం అమలు ద్వారా ఉపాధి అవకాశాలు విస్తరించి, స్థానికంగా ఉత్పత్తి--విలువ పెంపు--మార్కెటింగ్ అనే శ్రేణి అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కామారెడ్డి జిల్లాలో స్వయం ఉపాధి విస్తరణకు ఈ కార్యక్రమం మరో మైలురాయిగా నిలిచిందని అధికారులు తెలిపారు.

## నాగిరెడ్డిపేట మండల ఏపిఎంగా వెంకటలక్ష్మి -బాధ్యతలు స్వీకరణ



**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి25(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట మండల సమాఖ్య కార్యాలయం ఏపిఎంగా వెంకటలక్ష్మి బుధవారం బాధ్యతలను స్వీకరించారు.గతంలో ఇక్కడ ఎల్లారెడ్డి మండలం కు చెందిన రాం నారాయణ గౌడ్ ఇన్చార్జి ఏపిఎంగా వ్యవహరించడంతో పూర్తిస్థాయిలో మండలంకు ఏపీఎంను జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు కేటాయించారు. కాగా రాజన్న సిరిసిల్లకు చెందిన వెంకటలక్ష్మి సంస్థాగత బదిలీలో భాగంగా కామారెడ్డి జిల్లాకు బదిలీ అయింది.దింతో నాగిరెడ్డి పేట మండలంలో ఏపీఎంగా అధికారులు ఆమెకు నియమించడంతో బుధవారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మండలంలో ఉన్న మహిళా సంఘాల బలోపేతంకు, స్త్రీ నిధి బకాయిలను రికవరీకి తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## పిల్లలు లక్ష్యంతో చదవాలి




**రామారెడ్డి ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**

గోకుల్ తాండ స్కూల్లో రెండవ తరగతి విద్యార్థులకు అసెస్మెంట్ సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వే ను సి ఆర్ పి మహమూద్ పర్యవేక్షించడం జరిగింది.అంటే ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసి, ప్రతి స్టూడెంట్ గ్రేడ్ 3 నాటికి ప్రాథమిక చదవడం, రాయడం మరియు గణిత నైపుణ్యాలను సాధించేలా చూడటం దీని లక్ష్యం. అర్థంతో చదవడం, వ్రాయడం మరియు ప్రాథమిక గణిత క్రియలను కూడికించడం, తీసివేత చేయగల సామర్థ్యం.3వ తరగతి నాటికి, సాధారణంగా 2026-2027 నాటికి అన్ని పిల్లలు ప్రాథమిక నైపుణ్యాలను పొందేలా చేయడం.ఇది భవిష్యత్తులో జరిగే అన్ని అభ్యాసాలకు ఆధారం అవుతుంది మరియు డ్రాపౌట్ రేట్లను తగ్గించడానికి ఇది చాలా అవసరం, కార్యక్రమంలో హెడ్మాస్టర్ సయ్యద్ అబ్దుల్ ఖదీర్, టీచర్ భూపతి శ్రీనివాస్,స్టూడెంట్ సింధు భైరవి , వివి జ్యోతి పిల్లలు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా జనసేన సభ్యత్వ ప్రారంభం

**రాజంపేట ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**

జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం దేశవ్యాప్తంగా నేడు ప్రారంభమైనట్లు తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు తెలిపారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో చేపట్టినట్లు వెల్లడించారు. జనసైనికుని భద్రత -- జనసేన బాధ్యత" అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ సభ్యత్వ కార్యక్రమం ద్వారా పార్టీ కార్యకర్తలకు అధికారిక గుర్తింపు, గౌరవం కల్పించడంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. పార్టీ కమిటీల్లో బాధ్యతలు చేపట్టాలంటే సభ్యత్వం తప్పనిసరి అని, సభ్యులకు మాత్రమే నాయకత్వ బాధ్యతలు, శిక్షణా అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. సభ్యత్వం పొందిన ప్రతి జనసైనికునికి ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం ఈ కార్యక్రమంలోని ముఖ్య విశేషమని పేర్కొన్నారు. ఈ బీమా ద్వారా కార్యకర్త కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని, ప్రజా సేవలో ముందుండే వారికి రక్షణగా నిలుస్తుందని తెలిపారు. యువత, సేవాభావం కలిగిన ప్రజలు అధిక సంఖ్యలో సభ్యత్వం పొందాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. క్రియాశీలక సభ్యత్వం కోసం ఆధార్ కార్డు ఫోటో, నామినీ ఆధార్ సంఖ్య, మొబైల్ నంబర్ సమర్పించాల్సి ఉంటుందని, సభ్యత్వ రుసుము నాలుగు వందల రూపాయలుగా నిర్ణయించినట్లు తెలిపారు. సభ్యత్వం పొందదలచిన వారు కామారెడ్డి జిల్లా రాజంపేట మండల కేంద్రం మీ బద్రి స్వామి ఫోన్ నంబర్ 8500829250 ను సంప్రదించాలని పార్టీ నాయకులు సూచించారు.



## చిన్న మల్లారెడ్డి లో బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పరామర్శించారు చిన్న మల్లారెడ్డి మాజీ ఎంపీటీసీ వడ్ల శ్రీనివాస్ కుటుంబంపై ఇటీవల పట్టణంలో దొంగలు దాడి చేసి బంగారం దోచుకెళ్లిన విషయం తెలిసింది మీ దాడిలో గాయపడిన శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించారు అలాగే ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన భక్తుల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించారు అలాగే అనుమండ్ల అనిల్ కుటుంబాన్ని ప్రమర్శించే మొదటిసారి ఆయన వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గూడెం బాల్రాజ్ పార్టీ అధికార ప్రతినిధి బలవంతరావు పాల్గొన్నారు



## మాల్ప్రాక్టీస్‌కు పాల్పడితే కఠిన చర్యలు

**ఎస్.ఐ ఆంజనేయులు**

**గాంధారి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**

గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఎస్.ఐ ఆంజనేయులు పరీక్షా కేంద్రాన్ని బుధవారం సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రం పరిసర ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేసి, విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు.పరీక్షా కేంద్రంలో అనధికార వ్యక్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రవేశించరాదని స్పష్టం చేసిన ఆయన, మాల్ప్రాక్టీస్‌కు పాల్పడిన వారికి లేదా సహకరించిన వారికి కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని ఎస్.ఐ ఆంజనేయులు వెల్లడించారు.



## లింబూర్ గ్రామంలో పాలక వర్గ సమావేశం.....!

**దోంగ్లి ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా దోంగ్లి మండలంలోని లింబూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సుజాత శివారెడ్డి,అధ్యక్షతన బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలో గల పలు సమస్యల గురించి చర్చించినట్లు ఆ గ్రామ కార్యదర్శి తెలిపారు. ప్రజల అవసరాలను బట్టి అభివృద్ధి పనులు చేపట్టడానికి పాలకవర్గం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటు మురికి కాల్వల శుభ్రత త్రాగునీటి సమస్య లేకుండా నివారణ చర్యలు ముఖ్యంగా చర్చించినట్లు తెలిపారు. ఈ సాధారణ సమావేశంలో ఉప సర్పంచ్ సంతోష్, గ్రామ కార్యదర్శి శశిధర్, పంచాయితీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# ట్రాన్స్‌ఫార్మర్ వద్ద నీరు నిల్వ

## నిర్లక్ష్యంపై విమర్శలు



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 25**

నిజామాబాద్ జిల్లాభీంగల్ మండలం పరిధిలో నంది గుడి వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో డ్రైనేజీ నీరు నిల్వ ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.నంది గుడి వద్ద ట్రాన్స్‌ఫార్మర్ పక్కన డ్రైనేజీ నీరు

**ప్రజలకు ప్రమాద సూచన**

భీంగల్ మండల కేంద్రంలోని నంది గుడి సమీపంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ డ్రైనేజీ నీరు నిలిచిపోవడం ఆందోళన కలిగిస్తోంది. గత కొన్ని రోజులుగా డ్రైనేజీ లైన్లు సరిగా పనిచేయకపోవడంతో మురుగు నీరు ట్రాన్స్‌ఫార్మర్ వరకు చేరుతోంది.

స్థానికుల ప్రకారం, ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఎప్పుడూ నీరు నిల్వ ఉండటం వల్ల విద్యుత్ షాక్ ప్రమాదం ఉన్నదని వారు భయపడుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఈ మార్గం ద్వారా వెళ్లే సమయంలో ఆందోళనకు గురవుతున్నారు. ప్రజలు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ గోడ ఏర్పాటు చేసి, మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యపై సంబంధిత శాఖ అధికారులు త్వరితగతిన స్పందించి ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## సిరికొండ--కమ్మర్‌పల్లి రేంజ్‌లో పులి సంచారం: అటవీ శాఖ అప్రమత్తం





**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 25 (ప్రజా జ్యోతి)**


సిరికొండ--కమ్మర్‌పల్లి అటవీ రేంజ్ పరిధిలో పులి సంచారం ఉన్నట్లు వచ్చిన సమాచారంపై బుధవారం జిల్లా అటవీశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టారు. గతంలో 2025లో పులి సంచరించిన ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాల్లో పరిస్థితులను సమీక్షించారు.

ఈ పరిశీలనలో వికాస్ మీనా (జిల్లా అటవీ అధికారి), భవాని శంకర్ (ఆర్మూర్ అటవీ డివిజనల్ అధికారి), సిరికొండ--కమ్మర్‌పల్లి రేంజ్ అధికారులైన కె. నర్సింగ్ రావు, బి. రవీందర్ తదితర అటవీ సిబ్బంది పాల్గొన్నారు. అడవి ప్రాంతాలు, చెరువుల చుట్టుపక్కల ప్రాంతాలు, పశువుల మేపు మార్గాలను క్షుణ్ణంగా పరిశీలించారు.అడవికి ఆనుకుని ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ అధికారులు పలు సూచనలు చేశారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఒంటరిగా కాకుండా గుంపులుగా వెళ్లి పనులు చేసుకోవాలని సూచించారు. పశువులు, మేకలు, గొర్రెలు, బర్లు వంటి మందలను అడవికి దూరంగా మేపాలని, రాత్రివేళల్లో ఇంటివద్దే రక్షణ వలయంలో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.పులి సంచారం గమనించినట్లయితే లేదా పాదముద్రలు, ఆనవాళ్లు కనిపించినట్లయితే వెంటనే సంబంధిత అటవీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. పులి సంరక్షణతో పాటు అటవీ సంరక్షణలో ప్రజలు తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అప్రమత్తతతోనే మానవ వన్యప్రాణి సంఘర్షణలను నివారించవచ్చని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిరికొండ, కమ్మర్‌పల్లి రేంజ్ అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన చైర్మన్, వైస్ చైర్మన్

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 25**

నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపల్ చైర్ పర్సన్ గా బొదిరే నాగమణి (స్వామి), వైస్ చైర్మన్ గా సంటి లత ( నర్సయ్య )లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ చైర్మన్ చే తొలి సంతకం చేయించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునిల్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులను సన్మానించారు. చైర్ పర్సన్ నాగమణి మాట్లాడుతూ భీంగల్ పట్టణ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా పనిచేస్తామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు పట్టణంలో నెలకొని ఉన్న సమస్యలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరిష్కరిస్తామని, నిలిచి పోయిన 100 పడకల ఆసుపత్రి పనులన్నీ పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్వేష్ రెడ్డి, సునీల్ కుమార్ లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీసీసీ వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య , కౌన్సిలర్లు పర్స కుశలత అనంతరావు, ఆరెపల్లి శ్రీజ నాగేంద్రబాబు, తోట సతీష్ సందీప్, సంగ్య నాయక్, అంజుమ్ ఆలీ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నె సురేందర్, మల్లెల లక్ష్మణ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ పరీక్ష సెంటర్ పర్యవేక్షణ

**-అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ వి.విక్టర్**





**రామారెడ్డి ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్ పరీక్షలు బుధవారం ప్రారంభం అయ్యాయి. 144 మంది విద్యార్థుల కు గాను 136 మంది హాజరవడం జరిగిందని కళాశాల సూపరింటెంట్ ఎం. రమేష్ తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని పరిశీలించడానికి జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ వి. విక్టర్, మండల తాసిల్దార్ ఉమలత, ఆర్ ఐ.రవికాంత్ లు పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.

## ముంబాజిపేట్ తండలో సేవాలాల్ మహారాజ్ విగ్రహం డొనేట్

### మార్చి 5, 6, 7న మహాయజ్ఞం





**గాంధారి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో లింగంపేట్ మండలంలోని ముంబాజిపేట్ తండలో స్థానిక దేవాలయం అభివృద్ధి భాగంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని సమకూర్చి ఆలయానికి అందించారు. ఈ సందర్భంగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది.గ్రామస్తులు మాట్లాడుతూ రానున్న మార్చి 5, 6, 7 తేదీలలో నిర్వహించనున్న మహాయజ్ఞం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, పాల్గొన్నారు.


## గౌరారం లో నేడు విద్యుత్ అంతరాయం

**గాంధారి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని గౌరారం గ్రామ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ అధికారులు ముఖ్య సమాచారం అందించారు. గురువారం (ఫిబ్రవరి 26, 2026) ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రామంలో నూతన విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ మరియు మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.పనుల కారణంగా సూచించిన సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు. అసౌకర్యానికి క్షమించాలని కోరుతూ పనులు త్వరితగతిన పూర్తిచేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని వెల్లడించారు.

# ఖానాపూర్‌లో శ్రీ మల్లికార్జున విగ్రహ ప్రతిష్టాపన





## ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేస్తా: ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 25 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఖానాపూర్ కార్పొరేషన్ డివిజన్‌లో నిర్మితమైన శ్రీ మల్లికార్జున ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తాను గెలిచిన అనంతరం గత సంవత్సరం శ్రీ మల్లికార్జున ఆలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించామని గుర్తుచేశారు. మల్లికార్జున స్వామి అనుగ్రహంతో బుధవారం ఆలయం నిర్మాణం పూర్తి చేసి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనడం తనకు అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రహరీ గోడ నిర్మాణం అవసరమని కమిటీ సభ్యులు కోరగా, మార్చి తర్వాత విడుదలయ్యే నిధుల నుంచి ప్రహరీ గోడకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే, ఒకటో డివిజన్ కాలూరు--ఖానాపూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి అగ్గు భోజన్నను భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ అభివృద్ధికి అవసరమైన పనులను దశలవారీగా పూర్తి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు రాజలింగం, ఒకటో డివిజన్ కార్పొరేటర్ అగ్గు భోజన్న, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజామాబాద్ 1 టౌన్ పరిధిలో పిడిఎస్ బియ్యం స్వాధీనం

## 40 క్వింటాళ్ల బియ్యం, బొలెరో వాహనం సీజ్







**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 25 (ప్రజా జ్యోతి)**

అక్రమంగా నిల్వ ఉంచిన ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఆదేశాల మేరకు, సిసిఎస్ ఏసీపీ ఇంచార్జ్ మస్తాన్ అలీ సూచనలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఇన్స్పెక్టర్ డి. సాయినాథ్, ఎస్ఐ గోవింద్ మరియు సిబ్బందితో కలిసి నిజామాబాద్ 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మిర్చి కంపౌండ్, కెనాల్ కట్ట, ఎరుకలవాడ ప్రాంతాల్లో దాడులు చేపట్టారు. సమాచారం మేరకు షేక్ సాహెబ్ హుస్సేన్ నివాసంలో తనిఖీలు నిర్వహించగా సుమారు 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం నిల్వ ఉంచినట్లు గుర్తించారు. అదేవిధంగా, బియ్యం తరలించేందుకు ఉపయోగించిన మహేంద్ర బొలెరో వాహనం టీఎస్ 16 యు సి 0862 సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న బియ్యం మరియు వాహనాన్ని తదుపరి చర్యల కోసం నిజామాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు. పిడిఎస్ సరుకుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇటువంటి కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## నీటి ఎద్దడిని తీర్చిన సర్పంచ్

**రెంజల్, ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండల కేంద్రంలోని ఒకటవ వార్డులో సర్పంచ్ తిరుపతిలలితబుజ్జి ఆధ్వర్యంలో కొత్త బోర్ మోటర్ ను వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతి లలితబుజ్జి మాట్లాడుతూ గ్రామంలో గల ఒకటవ వార్డులో గత కొంతకాలంగా నీటి సమస్య ఉందని కాలనీవాసులు చెప్పడంతో వెంటనే స్పందించి సర్పంచ్ కొత్త బోర్ మోటార్ ను వేయించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కాలనివాసులు గ్రామ పంచాయతీ పాలకవర్గనికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మనసారాకేష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేందర్,గ్రామస్తులుశేఖర్,రాజు, రమ్య, రవి, అరుణ్,ఇందిరా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్ష ప్యాడుల పంపిణి

**మెండోరా: ఫిబ్రవరి/ 25 (ప్రజా జ్యోతి)**

మెండోరా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 24 మంది విద్యార్థిని--విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో స్థానిక యువకుడు చాకలి కొత్తపల్లి సాయితేజ పరీక్ష ప్యాడులను ఉచితంగా పంపిణీ చేశారు. మార్చి 14వ తేదీ నుండి ఏప్రిల్ 13వ తేదీ వరకు నిర్వహించబడనున్న వార్షిక పరీక్షలను విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో రాయాలని ఆయన సూచించారు. పరీక్షలను భవిష్యత్తు విజయాలకు తొలి మెట్టుగా భావించి, సవాల్‌గా స్వీకరించి కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొని , సాయితేజ సేవాభావాన్ని అభినందించారు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 25**

నిజామాబాద్ జిల్లాభీంగల్ పట్టణంలోని ఎనిమిదో వార్డులో బుధవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ బోదిరే నాగమణి ( స్వామి) పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ బాల్కొండ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ప్రత్యేక చొరవతో పట్టణంలో టీయూఎఫ్ఐడీసీ పథకం ద్వారా 11 కోట్లు 50 లక్షలు మంజూరైన నిధుల్లో భాగంగా పట్టణంలో వివిధ వార్డులలో సీసీ రోడ్లు మరియు సీసీ డ్రైనేజీల నిర్మాణం కల్వర్టులు, బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే ఈరోజు 8వ వార్డులో సీసీ రోడ్ల పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు పట్టణంలో అన్ని వార్డులలో నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సంటి లత (జేజే నర్సయ్య ) వార్డ్ కౌన్సిలర్ సందీప్. 11వ వార్డ్ కౌన్సిలర్ సంగ్య నాయక్.పాలెపు గంగాధర్.సాయిబాబా. మున్సిపల్ ఏఈ సుకుమార్ ఎనిమిదో వాడు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముష్కు సాయి రెడ్డి కొడుకు పెళ్లి హాజరైన మండల సర్పంచ్ ఫురం అధ్యక్షులు సుదర్శన్ నాయక్



**ఇందల్వాయి. ( ప్రజా జ్యోతి న్యూస్) ఫిబ్రవరి.25**

ఇందల్వాయి మండల అధ్యక్షుడు మాజీ ఐడిసిఎంఎస్ చైర్మన్ ముసుకు సాయి రెడ్డి కొడుకు పెళ్లికి హాజరైన సర్పంచ్ ఫోరం అధ్యక్షులు సుదర్శన్ నాయక్. ఈ శుభకార్యానికి మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వివాహ మహోత్సవంలో కుటుంబ సభ్యులు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొని దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ మాట్లాడుతూ నూతన దంపతులు ఆనందంగా ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు సర్పంచుల కోరం అధ్యక్షులు సుదర్శన్ నాయక్ కూడా వారికి ఆశీస్సులు అందించారు వారి యొక్క దాంపత్య జీవితం సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. అనంతరం వారి వివాహ విందులో పాల్గొని కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా పలకరించి విందులో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో. మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి రాజు నాయకులు పాల్గొన్నారు

## ఎన్నికల హామి నెరవేరు స్తున్న సర్పంచ్

### పెళ్లి కుమార్తె కు అర మాసం బంగారం బహుమతి.


**కమ్మర్ పల్లి ఫిబ్రవరి 25,ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి మండల కేంద్రంలో ని గాంధీ నగర్ కాలనీ లో నివాసం ఉంటున్న నీరు పేద కుటుంబం కు చెందిన పల్లపు సాయమ్మ, ధర్మపురి కుమార్తె పల్లపు రాజేశ్వరి వివాహ వేడుకలో మన గ్రామ సర్పంచ్ శ్రీమతి కొత్తపల్లి హారిక అశోక్ ఎన్నికల హామీ ఇచ్చినందున వారికి అరమాసం బంగారం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిడి అక్షయ్ మరియు గాంధీనగర్ కాలనీ సభ్యులు కుంచపు నాగేష్ సతాల కృష్ణ హనుమాన్లు మహేందర్ రాజు కాలనీవాసులు పాల్గొన్నారు.

# పెర్కిట్ గ్రామంలో వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 25 (ప్రజా జ్యోతి)**

ఆర్మూర్ మండలం పెర్కిట్ శివారులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో మునిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఐడిసిఎంఎస్ చైర్మన్, మునిపల్లి పిఎసిఎస్ చైర్మన్ ముసుకు సాయి రెడ్డి కుమారుని వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి తన సతీమణితో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఐశ్వర్యంగా కొనసాగాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకలు సాంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించగా ఆహ్వానితులు నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మినరల్ వాటర్ కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందన్, నియోజకవర్గ సర్పంచులు, ఉప



సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దాడులు చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోండి

**వర్ని, ఫిబ్రవరి, 25 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలోని డిస్ట్రిబ్యూట్ కెనాల్ 31 పూర్తిగా కబ్జా అయింది ఇరిగేషన్ అధికారులు ఏళ్ల నుంచి దీనిపై దృష్టి పెట్టడం లేదని ఇప్పటికైనా దృష్టి పెట్టి కబ్జా అయిన ప్లేస్ ను వెంటనే తిరిగి స్వాధీనం చేసుకోవాలని సత్యనారాయణపురం గ్రామస్తులు అన్నారు. సదరు కబ్జాదారుడు అప్పారావు అనే వ్యక్తి గ్రామసభలో ప్రశ్నించిన సునీల్ అనే వ్యక్తిపై తీవ్రంగా దాడి చేయడం జరిగిందని ఇతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయనపై వర్ని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఉన్నామని అన్నారు. దాడి చేసిన అప్పారావును వెంటనే శిక్షించాలని కేసులు నమోదు చేయాలంటూ గ్రామస్తులు ఆందోళన చేసి తాసిల్దార్ కార్యాలయంలో నిరసన చేసి వినతిపత్రం తాసిల్దార్ కు అందజేశారు అనంతరం ఎంపీడీవో కార్యాలయంలోకి వెళ్లి ఎంపీడీవో కూడా సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కబ్జాదారుడైన అప్పారావు తనకు రెండుసార్లు ప్రభుత్వం ప్లాట్లు ఇవ్వడం జరిగిందని డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వడం జరిగిందని అన్ని లబ్ది పొంది కూడా ఇరిగేషన్ సంబంధించిన జాగాలు కబ్జా చేశారని ఆయనతోపాటు ఇంకా కొంతమంది ఉన్నారని ఈ



కబ్జాల వల్ల వాహనాలు ప్రజలు రాకపోకలకు ఇబ్బంది అవుతున్నాయని తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిపై గ్రామపంచాయతీ అధికారులు ఇతర అధికారులు అదేవిధంగా ఇరిగేషన్ అధికారులు దృష్టి పెట్టి కబ్జా ఆయన ఇరిగేషన్ స్థలాలను వెంటనే స్వాధీనం చేసుకోవాలని అన్నారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరికలు చేశారు.

# 7వేల రూపాయల ఫినాల్టీ 9 వేల రూపాయలు రికవరీ

**వర్ని, ఫిబ్రవరి, 25 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా 28 గ్రామ పంచాయతీల గాను సోషల్ ఆడిట్ నిర్వహించడం జరిగింది. 16 విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించడమైనది, ఇట్టి ప్రజావేదికకి డి, ఆర్, డి ఓ సాయ గౌడ్ ప్రిసైడింగ్ ఆఫీసర్గా రావడం జరిగింది వర్ని ఏఎంసీ చైర్మన్ సురేష్ బాబా , అంబుడ్స్ మెన్ శ్రీనివాస్ , డివిఓ నారాయణ , ఏ వి వో చారి , ఎంపీడీవో వెంకటేశ్వర్ , మరియు ఏపీవో, ఈసీ మరియు ఉపాధి హామీ సిబ్బంది హాజరైనారు ఇట్టి సామాజిక తనిఖీలో ఏడువేల రూపాయలు పెనాల్టీస్ 9 వేల రూపాయల వరకు రికవరీసు విధించడం జరిగింది సోషల్ ఆడిట్ ఎస్ఆర్పి ప్రదీప్ ఆధ్వర్యంలో ప్రజా వేదిక నిర్వహించడమైనది.

**ప్రజా ప్రతినిధులు ప్రజలు కూలీలు లేకుండానే సోషల్ ఆడిట్ సమావేశమా**



వర్ని మండల కేంద్రంలో నిర్వహించిన ఉపాధి హామీ పథకంలో భాగంగా సోషల్ ఆడిట్లో కూలీలు ప్రజలు వివిధ గ్రామపంచాయతీకి సంబంధించిన సర్పంచులు లేకుండానే నిర్వహించడం ఏమిటని ఇలాగైతే జరిగిన అవకతవకలు గాని ఇతర వివరాలు గానీ ఎలా తెలుస్తాయి అని ప్రజలు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

## బోర్డు ఉంది కానీ నిబంధన పాటింపు ఏది

**వర్ని, ఫిబ్రవరి, 25 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలోని అంగడి బజార్ సమీపంలో కల్లుబట్టిల వద్ద 21 సంవత్సరాల్లోపు పిల్లలకు కల్లు విక్రయించరాదు 21 సంవత్సరాలు లోపు ఉన్నవారు కల్లు కూడా విక్రయించరాదు అని రాసి ఉన్నప్పటికీ నిబంధనకు విరుద్ధంగా 21 సంవత్సరాలు లోపు పిల్లలు కల్లు విక్రయించగా 21 సంవత్సరాలు లోపు పిల్లలు కల్లు కొనుగోలు చేస్తున్న దృశ్యం ఇలా ఉన్నాయి అంతేకాకుండా ప్యాకెట్లలో నిబంధనకు విరుద్ధంగా కల్లు ఇవ్వడం వెనుక అంతరం ఏమిటని దీనిపై నిఘా పెట్టాల్సిన అధికారులు చూడాలని ప్రజలు కోరుతున్నారు.



## రాష్ట్ర డిజిపిని కలిసిన బిజెపి నాయకులు

**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**



నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలం కేంద్రంలో జరిగిన అడ్వకేట్ కళ్యాణ్ కి జరిగిన అన్యాయం పై స్పందించి ఆమెకు న్యాయం చేయాలంటూ బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు తో కలిసి తెలంగాణ రాష్ట్ర డీజీపీ ని కలిసిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య, అంజిరెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గౌతమ్ రావు, అశోక్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం రాజు, ఇందూర్ జిల్లా ప్రభారి కాంతారావు, కామారెడ్డి జిల్లా ప్రభారి విక్రమ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆంటోనీ రెడ్డి మరియు బిజెపి సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్ ఉన్నారు

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ ము



**కమ్మర్ పల్లి ఫిబ్రవరి 25,ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి మండల కేంద్రంలో ఎనుగందుల లత ప్రసాద్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ ఆ దంపతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని బహూకరించారు, ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందని వారి కళ్లలో ఆనందం కనిపిస్తుందని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికీ 3500 ఇండ్లను నిర్మిస్తున్నామని ఇంకా అర్హత కలిగిన పేద వారికి ఎన్నైనా ఇండ్లు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంకేట రవి, వైస్ చైర్మన్ బుచ్చన్న, టౌన్ ప్రెసిడెంట్ సల్లూరి గణేశ్, బుచ్చి మల్లయ్య, రాజేంద్ర ప్రసాద్,జగదీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



**మెండోరా:ఫిబ్రవరి/ 25 (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మెండోరా మండల కేంద్రానికి చెందిన జోగు రాధకు ఇల్లు మంజూరైంది. ఈ సందర్భంగా బుధవారం గ్రామ సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్‌తో కలిసి భూమి పూజ నిర్వహించారు. పేదల సొంతింటి కల నెరవేరుతున్నందుకు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంలో సహకరించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్, అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక కావలసినవారు వేలంలో పాల్గొన వచ్చు

ధర్పల్లి :ఫిబ్రవరి /25 (ప్రజా జ్యోతి)

ధర్పల్లి మండల్ ఎమ్మార్వో కార్యాలయం లొ ఇరవై ఏడవ తారీఖున ఉదయం పదకొండు గంటలకు అక్రమంగా పట్టుకున్న ఇసుక వేలానికి వస్తుందని ధర్పల్లి ఎమ్మార్వో శాంత తెలిపారు

వివరాల్లోకి వెళితే

కొటాల్పల్లి శివారులో నూటాయబై ట్రాక్టర్ల ఇసుక గ్రామ పాలన అధికారి, హొన్నాజీపేట్ శివారులో,

యాబై ట్రాక్టర్ ల ఇసుక ను గ్రామ పాలనాధికారు ల సమక్షంలో ధర్పల్లి మండల గిర్ధవర్ ఇసుకను సీజ్ చేయడం జరిగింది ఈ వేలం సజావుగా సాగాలని

పోలీసులకు, విలేకరులకు ఆయా గ్రామాల గ్రామ పాలన అధికారులకు తెలియజేయడం జరిగింది

